జాతీయ తెలుగు దినపత్రిక



# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం - ప్రజాల కోసం

## నిజామాబాద్

శనివారం 19 సెప్టెంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :03

## సీఎంను కలిసిన నుడా చైర్మన్ కేశ వేణు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ(నుడా) చైర్మన్ గా నియమితులైన కేశ వేణు సీఎం రేవంత్ రెడ్డిని శుక్రవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. తనను నుడా చైర్మన్ గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపి సీఎంను సన్మానించారు. రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డితో కలిసి కేశ వేణు సీఎం రేవంత్ ను కలిశారు.



## దత్తాత్రేయ స్వామి కృపతోనే..


# ఈ స్థాయికి వచ్చాను

### - టి పిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

*ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి*

**గానుగాపూర్ దత్తాత్రేయ స్వామి కృపతోనే తాను ఈ స్థాయికి వచ్చానని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గణపతి సచ్చిదానంద స్వామితో కలిసి శుక్రవారం నగరంలోని ఉత్తర తిరుపతి క్షేత్రంలో కల్యాణ మండపం, జయలక్ష్మి మాత అన్నపూర్ణ మందిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఉత్తర తిరుపతి క్షేత్ర అభివృద్ధికి తనవంతుగా సహకారం అందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.**







## 24 గంటల్లో చోరి కేసును

# చేదించిన పోలీసులు

- ఇద్దరి అరెస్టు, రెండు తులాల గొలుసు రికవరి
- చాక చక్యంగా వ్యవహరించి కేసు చేదించిన టౌన్ సీఐ, ఎ స్సై





ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్ : వృద్ధుడిని బెదిరించి బంగారు గొలుసు చోరీ చేసిన కేసును మూడో టౌన్ పోలీసులు 24 గంటల్లో చేదించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం న్యూ ఎన్జీవోస్ కాలనీకి చెందిన చిందం సిద్ధిరాముల (70) వ్యక్తి ఇంట్లోకి ఒక గుర్తు తెలియని వ్యక్తి వచ్చి కత్తితో గాయం చేసి తన మెడలో నుండి రెండు తులాల బంగారు చైన్ ని లాక్కొని ఆటోలో పారిపోయారు. వృద్ధుడు మనవడు ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చెయ్యగా , టౌన్ సిఐ జి శ్రీనివాసరాజు దర్యాప్తు చేపట్టారు. ధర్యాప్తు ప్రారంభించిన సీఐ చైన్ దొంగలించడానికి సహాయం చేసిన ఆటో డ్రైవర్ ఖరీం, చైన్ దొంగలించిన నజీమ్ లను అరెస్టు చేసి వారి వద్ద నుండి రెండు సెల్ ఫోన్లు ఒక ఆటో, ఒక కత్తి, రెండు తులాల బంగారు చైన్ ని స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. కేసును ఛాలెంజ్ గా తీసుకున్న సిఐ 24 గంటల్లో దొంగలను అరెస్టు చేసి, బంగారాన్ని రికవరీ చేశారు. ఈ కేసు చేదనలో కృషి చేసిన 3 టౌన్ ఎస్సై మహేష్, టౌన్ సిఐని అభినందిచారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ గా

# డాక్టర్ యాదగిరిరావు..

**ప్రజాజ్యోతి, నిజామాబాద్ ప్రతినిధి :**



తెలంగాణ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ గా డాక్టర్ టి. యాదగిరిరావు నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది యూనివర్సిటీలకు వీసీలను శుక్రవారం నియమించింది. కాకతీయ విశ్వవిద్యాలయం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో సీనియర్ ప్రొఫెసర్ గా పని చేసిన యాదగిరిరావును టీయూ వీసీ గా నియమించారు. హన్మకొండకు చెందిన యాదగిరిరావు కాకతీయ యూనివర్సిటీ లో యూజీసీ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ గా, సోషల్ సైన్స్ కు డీన్ గా, బోర్డ్ ఆఫీస్ స్టడీస్ కు చైర్మన్ గా, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ అధ్యాపకుడిగా 2021లో అవార్డు పొందారు. రవీందర్ గుప్తా ఏసీబీకి చిక్కిన తరువాత ఐఏఎస్ అధికారులే ఇన్చార్జి వీసీలుగా పనిచేశారు. కాగ డాక్టర్ టి. యాదగిరిరావు నియమించడంతో పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## వరి కోనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నవిపేట్ తహసిల్దార్‌ని కోరినా

# బినోల సోసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు

*ప్రజాజ్యోతి బోధన్ ప్రతినిధి :*

నవిపేట్ మండలంలోని బినోల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పరిధిలోని అన్ని గ్రామాల్లో వరి కోతలు ప్రారంభమైనావి,తెలంగాణ ప్రభుత్వం రైతులు పండించిన సన్న వడ్లకి మద్దతు దరతో పాటు బోనస్ ఇస్తానాడంతో రైతులు తాము పండించిన దాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చి ఆరబెట్టుకుంటున్నారు,కాని వరి ధాన్యం కోనుగోలు ఏర్పాటుకు ఇప్పటి వరకు ఎలాంటి మార్గదర్శకాలు,అనుమతులు ఇవ్వకపోవడంతో కోనుగోలు కేంద్రాలను ప్రారంబించలేకపోతున్నావు,అని ఈ పరిస్థితిలో రైతులు తాము పండించిన దాన్యాన్ని ప్రవైట్ గా తక్కువ ధరకు అమ్మి నష్టపోవడం జరుగుతుందని,కావునా రైతుల దృష్టా ప్రభుత్వ కోనుగోలు కేంద్రాలను అతి త్వరగా ఎర్పాటు చేయాలని ఈ రోజు నవిపేట్ తహసీల్దార్ వేంకట్ రమణ గారిని కలిసి వినతి పత్రం అందించడం జరిగిందని బినోల సోసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు అన్నారు.



## సిపీ కల్మేశ్వర్..ఏడో బెటాలియన్ కమాండెంట్ రోహిణి ప్రియదర్శిని సెంట్రల్ సర్వీసెస్ కు బదిలీ..




**ప్రజాజ్యోతి, నిజామాబాద్ బ్యూరో :** పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగే నవార్, ఏడో బెటాలియన్ కమాండెంట్ రోహిణి ప్రియదర్శిని కేంద్ర సర్వీసులకు డిప్యూటేషన్ పై పంపుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2012 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన కల్మేశ్వర్, రోహిణి ప్రియదర్శిని భార్యాభర్తలు. కేంద్ర సర్వీసుల్లోకి వెళ్లేందుకు అనుమతి ంచాలని వారివురు దరఖాస్తు చేసుకున్నారు. సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీకి అసిస్టెంట్ డైరెక్టర్లుగా ఇద్దరిని నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు.

## మల్లారంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం...



**ప్రజాజ్యోతి నందిపేట:**
పి ఏసి ఎస్ చిమ్రజపల్లీ సొసైటీ పరిధి మల్లారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంఘ అధ్యక్షులు బొంకం చిన్న గంగారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ నారాయణ, రైతులు ఇంతియాజ్, మగ్దుం, నాగేష్, గొల్ల గంగారెడ్డి, పిట్ల మురళి, కలీం నరసయ్య తదితురులు పాల్గొన్నారు.

## అఖిల భారత ప్రజాతంత్ర మహాసభల పోస్టర్ విడుదల




**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర మహాసభల పోస్టర్ లను నిజామాబాద్ ఐద్వా జిల్లా కమిటీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత, జిల్లా అధ్యక్షురాలు అనిత లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం సమానత్వం స్త్రీ విముక్తికై నిరంతర పోరాటాలు నిర్వహిస్తూ హింస లేని సమాజంకై పోరాడుతున్న ఐద్వా 4 వ రాష్ట్ర మహాసభ భద్రాద్రి కొత్తగూడెంలో జరగబోతున్నాయన్నారు. మహాసభను జయప్రదం చేయడం కోసం అన్ని జిల్లాల నుండి మహిళలు కదలి వచ్చి విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వనజ, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ లో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలి



**ప్రజాజ్యోతి ఆర్మూర్ ప్రతినిధి:** పట్టభద్రుల ఎమ్మెల్సీ లో బీజేపీ అభ్యర్థి నీ గెలిపించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అధ్యక్షతన బీజేపీ తెలంగాణా కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. నిజామాబాద్ నుండి పట్టభద్రుల ఓట్లు బిజెపికి పడేవిధంగా సమన్వయంతో ఉండాలని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి కి, ధన్ పాల్ సూర్యనారాయణ కు తెలిపారు. పట్టభద్రుల ఓట్ల ద్వారా ప్రభుత్వ వ్యతిరేకత తెలియజేయవచ్చు అని రాకేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎమ్మెల్యేలు ఎంపీలు పాల్గొన్నారు.

# స్వామినాథన్ సిఫారసులనుఅమలు చేయాలి

### ఏఐకేయంస్ రాష్ట్ర అధ్యక్షులు వి.కోటేశ్వర రావు




**ప్రజాజ్యోతి, నిజామాబాద్ ప్రతినిధి :** భారత వ్యవసాయ అనుబంధ రంగాల రక్షణ కోసం స్వామినాథన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనుఏఐకేయంస్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కోటేశ్వరరావు డిమాండ్ చేశారు.వ్యవసాయ అనుబంధ రంగాలు ప్రభుత్వ వైఖరి అనే అంశంపై జిల్లా కమిటీ అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య అధ్యక్షతన నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎన్ఆర్భవన్లో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదంటూ రైతు వ్యతిరేక విధానాలు అవలంబి స్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం నేను కూడా రైతుల చట్టాలు తెచ్చి సామ్రాజ్యవాదులకు దాసోహం చేస్తోందని ఆయన తెలిపారు.నేడు సామ్రాజ్యవాదుల చేతుల్లో ఆరు కోట్ల ఎకరాల భూమి బందీ చేయబడిందని ఆయన తెలిపారు. రైతంగంపండించిన పంటలకు గిట్టుబాటు ధర కట్టు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో 60 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు అవసరం కాగా మూడు కోట్ల టన్నుల ఆహారం తెలిపారు. వరి నుండి 33 రకాల ఆహార ధాన్యాలు పప్పులు పంట మార్పిడికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఆకలి సూచికలో దేశం 107వ స్థానంలో ఉందని ఆయన తెలిపారు. దేశంలో 14 కోట్ల జనం ఆకలితో బాధపడుతున్నట్లు ప్రకటనలు చూస్తే బాధ కలుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం రైతు రుణమాఫీ పూర్తిగా అందరికీ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు భరోసా కూడా తొందరగా జమ చేయాలని ఆయన కోరారు. అన్నదాతను అవస్థలకు బలి చేయకుండా ప్రైవేటు అప్పుల నుండి కాపాడాలని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. నేడు రైతాంగం 54.7% ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు చేస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 65 లక్షలు రైతు కూలీ కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని ఆయన కోరారు. 144 కోట్ల జనాభాలో నేడు 74 శాతం మందికి పోషక హారాలు లభించక ప్రతి యేటా 12 లక్షల మంది మరణిస్తున్నారని ఆయన తెలిపారు. నీటి కోసం, ప్రాజెక్టుల కోసం, వ్యవసాయ రంగ రక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించి కేంద్ర రాష్ట్ర పాలకులను కళ్ళు తెరిపించాలని కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సదస్సులో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, డిచ్పల్లి రైతు కోపరేటివ్ బ్యాంకు చైర్మన్ నాగయ్య, రైతు కిరణ్ కుమార్,ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి సాయి రెడ్డి, నాయకులు పర్వయ్య, మోపాల్ చిన్నయ్య, గోపాల్, పీ మార్ఫ్, విఠల్, అర్ .బాబురావు కామారెడ్డి జిల్లా నాయకులు నర్సన్న, వివిధ ప్రజా సంఘాల నాయకులు దాసు, శివకుమార్, రాజేశ్వర్, ఆకుల అరుణ, భారతి, తదితరులు పాల్గొన్నారు

# మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు దోహదం

### ఈ నెలాఖరు వరకు ప్రవేశాలకు అవకాశం
### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి
### అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని హితవు








**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 18 :** మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీ) దోహదపడతాయని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఆయా జిల్లాలలో నెలకొల్పిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో ప్రవేశాలకు సంబంధించిన ప్రగతిపై శుక్రవారం ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఏటీసీ కేంద్రాలను అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని, ఈ నెలాఖరు లోపు పూర్తి స్థాయిలో ప్రవేశాలు జరిగేలా చొరవ చూపాలని సూచించారు. వీ.సీ అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. ప్రవేశాల ప్రక్రియను వేగవంతం చేయాలని, ఏటీసీ కేంద్రాల గురించి అవగాహన పెంపొందించేందుకు వీలుగా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ఏటీసీ కేంద్రాలలో శిక్షణ ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. ఒకటిరెండు రోజుల్లోనే తాను క్షేత్రస్థాయిలో సందర్శించి ఏర్పాట్లను పరిశీలిస్తానని అన్నారు. తొలి విడతగా జిల్లాలోని నిజామాబాద్, బోధన్, కమ్మర్పల్లిలో ఏటీసీ కేంద్రాలను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ ఐ.టీ.ఐ ప్రాంగణాలలోనే ఏటీసీ కేంద్రాలను కొనసాగిస్తూ, ఆయా కోర్సులలో శిక్షణను ప్రారంభించడం జరుగుతుందని, త్వరలోనే అన్ని వసతులు, సదుపాయాలతో నూతన భవనాలు అందుబాటులోకి రానున్నాయని వివరించారు. ఏటీసీ కేంద్రాలలో మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ ( ఒక సంవత్సరం కాల వ్యవధి) కోర్సు, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నిషియన్స్ ( ఒక సంవత్సరం), ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్ ( ఒక సంవత్సరం), బేసిక్ డిజైనర్ అండ్ వర్చ్యువల్ వెరిఫైర్-మెకానికల్ (రెండు సంవత్సరాలు), అడ్వాన్స్డ్ సీ.ఎన్.సీ మషీనింగ్ టెక్నీషియన్ (రెండు సంవత్సరాలు), మెకానిక్ ఎలెక్ట్రిక్ వెహికల్ (రెండు సంవత్సరాలు) కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ కోర్సులను పూర్తి చేసుకున్న వారికి వారి సామర్థ్యాన్ని బట్టి వివిధ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, ప్రభుత్వరంగ సంస్థల్లోనూ ఉద్యోగాలు పొందేందుకు ఈ అధునాతన కోర్సులు దోహదపడతాయని కలెక్టర్ సూచించారు. స్వయం ఉపాధిని ఏర్పర్చుకుని పారిశ్రామికవేత్తలుగా స్థిరపడవచ్చని అన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు ఈ కోర్సులలో చేరేందుకు అర్హులని తెలిపారు. ఎస్సెస్సీ మెమో, టీ.సీ, కుల ధ్రువీకరణ పత్రం, బోనఫైడ్, ఆధార్ కార్డుతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని సూచించారు. ప్రవేశాలకు ఈ నెల 31 చివరి తేదీ అయినందున గడువులోపు అర్హత, ఆసక్తి కలిగిన వారు ఏటీసీ కేంద్రాలలో నిర్దేశిత కోర్సులలో ప్రవేశాలు పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని పని దినాలలో ఉదయం 9.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిజామాబాద్ ప్రభుత్వ బాలుర(పాత) ఐ.టీ.ఐ, బోధన్ ప్రభుత్వ ఐ.టీ.ఐ, కమ్మర్పల్లి ప్రభుత్వ ఐ.టీ.ఐలో ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, జిల్లా కార్మిక శాఖ అధికారి యోహాన్, స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్, సంబంధిత ఐ.టి.ఐ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# పట్టపద్రుల ఎమ్.ఎల్.సి ఓటరు నమోదుకు వినతి




**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:** లికరీంనగర్, ఆదిలాబాద్, మెదక్,నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని పట్టభద్రులు ఓటరు జాబితాలో ఓటు నమోదు చేసుకోవాలని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లేపూల జగన్ మోహన్ గౌడ్ కోరారు. బార్ సమావేశపు హల్ లో సీనియర్ న్యాయవాదులు ఆకుల రమేశ్, గొర్రెపాటి మాధవరావు, జగదీశ్వర్ రావు,నీలకంఠ రావు,రాజ్ కుమార్ సుభేదార్,విక్రమ్ రెడ్డి, జె.వెంకటేశ్వర్ గడుగు గంగాధర్ విద్యావేత్త డాక్టర్ హరికృష్ణ రెడ్డితో కలిసి ఓటరు నమోదు దరఖాస్తులను ఆవిష్కరించి మాట్లాడారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేయవచ్చని తెలిపారు. స్వంత చిరునామా కలిగిన పరిధిలోని సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు నమోదు దరఖాస్తు ఫామ్ ను పూర్తి చేసి డిగ్రీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు జత చేసి సమర్పించాలని ఆయన సూచించారు. ఓటు ప్రజాస్వామ్య వ్యవస్థలో చాలా విలువైనదని దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకుని మిగితా వారిని ఓటు అనే యజ్ఞంలో భాగస్వాములని చేయాలని జగన్ పేర్కొన్నారు

## పట్టణ అభివృద్ధి కమిటీ కోశాధికారికి ఘన సన్మానం



**బోధన్ రూరల్, ప్రజా జ్యోతి,అక్టోబర్18 :-** బోధన్ పట్టణాభివృద్ధి కమిటీ కోశా ధికారిగా ఎన్నికైన గమర పేట శ్రీనుకు శుక్రవారం అతని స్నేహితులు ఘనంగా సన్మానించారు.కోశాధికారి పద విని సమర్థవంతంగా నిర్వహిం చాలని స్నేహితులు సూచించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోటి స్నేహితుడు మహాలక్ష్మి ట్రస్ట్ కోశాధికారి గా ఎన్నికై నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.మున్ముందు మరిన్ని మంచి పదవులు చేపట్టాలని ఆశిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో అశోక్,రమేష్,మోసిన్, లక్ష్మీకాంత్,మల్లికార్జున్ సంతోష్,గంగాధర్,శివ,అజయ్ పాల్గొన్నారు.

# గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షలకు .. పకడ్బందీ ఏర్పాట్లు

**- వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా కలెక్టర్ వెల్లడి**








**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**
నిజామాబాద్, అక్టోబర్ 18 : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీ.జీ.పీ.ఎస్.సీ) ద్వారా నవంబర్, డిసెంబర్ నెలల్లో నిర్వహించనున్న గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేపడుతున్నామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. నవంబర్ 17, 18 తేదీలలో జరిగే గ్రూప్-3 పరీక్షలు, డిసెంబర్ 15, 16 తేదీలలో నిర్వహించనున్న గ్రూప్-2 రాత పరీక్షలను పురస్కరించుకుని రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి శు క్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, పోలీస్ అధికారులు, నోడల్ ఆఫీసర్లు, ప్రాంతీయ సమన్వయకర్తలతో పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 5.50 లక్షల మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్న దృష్ట్యా ఇప్పటినుండే పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎలాంటి లోటుపాట్లకు ఆస్కారం లేకుండా, ప్రశాంత వాతావరణంలో సాఫీగా పరీక్షలు జరిగేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షల కోసం జిల్లాలో మొత్తం 72 పరీక్షా కేంద్రాలను గుర్తించడం జరిగిందని, ఇప్పటికే ఆర్డీఓలు ఈ కేంద్రాలను సందర్శించి వసతి సదుపాయాలను పరిశీలించారని అన్నారు. గ్రూప్స్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు, ఇతర మెటీరియల్ ను కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య భద్రపరిచేందుకు ఐ.డీ.ఓ.సీలో ఒకటి, పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మరొకటి చొప్పున మొత్తం రెండు స్ట్రాంగ్ రూంలను ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ఈ నెల 22 వ తేదీ లోపు స్ట్రాంగ్ రూమ్ లకు సంబంధించిన పూర్తి వివరాలను సమర్పిస్తామని, పరీక్షా కేంద్రాల వివరాలను కూడా ఆన్లైన్ ద్వారా పంపిస్తామని అన్నారు. ఎక్కువ సంఖ్యలో అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్న నేపథ్యంలో అందుకు

# స్నేహ సొసైటీ విద్యార్థులకు అన్నదానం..

## యువత ఆదర్శంగా తీసుకోవాలి.. ప్రిన్సిపాల్ ఎస్.జ్యోతి..






**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**
స్నేహ సొసైటీ విద్యార్థులకు ఒక్క రోజు అన్నదానం కార్యక్రమాన్ని ధర్పల్లి మండలం వాడి గ్రామానికి చెందిన పటెండ్ల (కర్క) రాములు- బోజమ్మ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారని స్నేహ సొసైటీ వ్యవస్థాపకులు సిద్దయ్య, స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ ఎస్.జ్యోతి లు అన్నారు. శుక్రవారం నగరంలోని మారుతి నగర్ లో. గల స్నేహ సొసైటీ లో విద్యార్థులకు ఒక్క రోజు బోజన కార్యక్రమాన్ని పటెండ్ల, కర్క రాములు- బోజమ్మ కుటుంబ సభ్యులు అందజేశారు. విద్యార్థుల లతో కలసి సంతోషంగా గడిపారు.
ఈ సందర్భంగా స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ ఎస్.జ్యోతి మాట్లాడుతూ.. మా సొసైటీ విద్యార్థులకు ఒక్క రోజు భోజనం అందించాలని మంచి మనసుతో ఏర్పాటు చేసిన రాము, రమేష్ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. యువత పేద దారిన పడుతున్న ఈరోజుల్లో గల్ఫ్ లో ఉద్యోగం చేస్తూ ఇండియాకు వచ్చిన సందర్భంగా విద్యార్థుల కోసం ఆలోచించి ఈ నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. వీరిని యువత ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భోజనం తో పాటు విద్యార్థులకు అవసరం అయ్యే నోట్ పుస్తకాలు, పెన్నులు ఇతర సామగ్రి అందజేయవచ్చని అన్నారు.ఈ సందర్భంగా రాములు- బొజమ్మ లు మాట్లాడుతూ..గల్ఫ్ లో ఉన్న చిన్న కుమారుడు కుమారుడు రాము, పెద్ద కుమారుడు రమేష్ ల కోరిక మేరకు







విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ..తమ వంతుగా విద్యార్థులకు భోజనం అందజేయడం సంతోషంగా ఉందని, స్నేహ సొసైటీ కి మా సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని అన్నారు. అందరూ బర్త్ డే, పెళ్లి రోజు వేడుకలు ఇక్కడ జరుపుకుని విద్యార్థులకు బోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పేటెండ్ల లక్ష్మి, రమేష్, శివ, నితిన్, నరేష్ పాల్గొన్నారు.